షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1st Year — Happy Work Anniversary.
Good for Health — Best for Readers — THE POWER OF PEN RK
సంపుటి : 2 సంచిక : 229 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 17 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు
VOLUME : 02 ISSUE : 229 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 17 July 2025 PAGES : 8 PRICE : 3/-


## మంగళగిరిలో మరో 2వేలమందికి త్వరలో ఇళ్ల పట్టాలు

- మంగళగిరిలో ఇళ్లులేని పేదలకు టిడ్కోఇళ్లకు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్‌తో పాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేశ్ సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 16)

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేల మందికి ఆగస్టు నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి ఈ రోజు ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేల పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. -మిగతా 2లో



## మన కూటమిదే విజయం.. పళనిస్వామి



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 16)

వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ సమయంలో తన మిత్రపక్షం భాజపాకు అన్నాడీఎంకే ఒక షరతు విధించింది. తాము ఎన్నికల్లో గెలిస్తే.. తమ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వెల్లడించింది."మా కూటమి గెలుస్తుంది. కానీ అన్నాడీఎంకేనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మా పార్టీనే కూటమికి నాయకత్వం వహిస్తోంది. ఇది నా నిర్ణయం. నేనే ముఖ్యమంత్రిని అని భాజపా స్పష్టం చేసింది. ఇంకా అంతకుమించి ఏం కావాలి" అని అన్నాడీఎంకే నాయకుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఇ.పళనిస్వామి వ్యాఖ్యలు చేశారు.2019లో జరిగిన సార్వత్రిక, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, భాజపా కలిసిపోటీ చేశాయి. అయితే తమ అధినేత్రి జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కె.అన్నామలై భాజపా రాష్ట్ర సారథిగా ఉంటే తాము 'ఎన్డీయే'లో ఉండబోమని 2023లో ప్రకటించిన అన్నాడీఎంకే.. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు కూటమి నుంచి బయటికొచ్చి విడిగా పోటీకెళ్లింది. కానీ ఆ చీలిక డీఎంకేకు బాగా లాభించింది. తమిళనాట ఒంటరిగా ఎదుగుదామని ఆశించిన భాజపాకు ఆ ఎన్నికల్లో భంగపాటు ఎదురైంది. ఈ నేపథ్యంలో అన్నామలైను రాష్ట్ర సారథి బాధ్యతల నుంచి తొలగించింది. సుదీర్ఘ చర్చల తర్వాత అన్నాడీఎంకేతో తిరిగి పొత్తు కుదుర్చుకుంది. ఈ పొత్తు విషయంలో భాజపా అగ్రనేత అమిత్‌షా కీలకంగా వ్యవహరించారు. డీఎంకే-కాంగ్రెస్ కూటమిని ఓడించి అధికారంలోకి రావాలని ఈ భాగస్వామ్య పక్షాలు ఎత్తులు వేస్తున్నాయి. ఈ తరుణంలో పళనిస్వామి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## 'హిందీ భాష'పై జగన్ ఏమన్నారంటే...!

### హిందీ భాషపై రాజకీయ రగడ
### హిందీ నేర్చుకోవడంలో తప్పులేదన్న జగన్
### అయితే విద్యార్థుల భవిష్యత్ కోసం ఇంగ్లీషుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 16)

దక్షిణ భారతదేశంలో హిందీ భాషపై తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీ భాషను నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదని, అయితే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంగ్లీష్ మీడియం విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "పేద పిల్లలకు పోటీతత్వాన్ని పెంపొందించేందుకు హిందీని ఒక భాషగా బోధించవచ్చు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరిగితే విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది" అని అన్నారు. -మిగతా 2లో



## ట్రంప్ ప్రకటనపై మోదీ పార్లమెంట్‌లో సమాధానం చెప్పాలి కాంగ్రెస్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 16)

ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్- పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు. అందులో " భారత్ పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే అపానని ట్రంప్ 23 సార్లు పునరుద్ఘాటించారు. ఈ నెల 21 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోదీ దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు" అని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు.

భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే చేశానని ట్రంప్ తాజాగా సోమవారం మళ్లీ పునరుద్ఘాటించారు. మే 10 నుంచి ట్రంప్ భారత్ పాక్ మధ్య సయోధ్య కుదిర్చినట్లు సోషల్ మీడియాలో ప్రకటిస్తూ వస్తున్నారు.

## నిన్నటి ఆయుధాలతో నేటి యుద్ధం జయించలేం: సీడీఎస్ అనిల్ చౌహాన్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 16)

భారత్ తన రక్షణ సామర్థ్యాలను తక్షణం మెరుగుపరుచుకోవాల్సి ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. రేపటి టెక్నాలజీని వినియోగించి ఇవాళ యుద్ధరంగంలో పోరాడాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. అలాంటి సమయంలో నిన్నటి ఆయుధాలతో నేడు యుద్ధం చేసి జయించలేమని వ్యాఖ్యానించారు. బుధవారం దిల్లీలో జరిగిన ఒక వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు."మన వ్యూహాత్మక మిషన్లకు కీలకమైన సాంకేతికత కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలి. దిగుమతి చేసుకున్న టెక్నాలజీపై ఆధారపడటం వల్ల మన సంసిద్ధత దెబ్బతింటుంది" అని స్వదేశీ సాంకేతికతను వేగంగా అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను చౌహాన్ మరోసారి గుర్తుచేశారు. ఇక ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ ప్రయోగించిన డ్రోన్లు, ఆయుధాలను సమర్థవంతంగా నిర్వీర్యం చేశామని, వాటివల్ల భారత సైన్యం, పౌరులకు చెందిన మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం కలగలేదని చెప్పారు.



ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆత్మనిర్భర్ భారత్ గురించి చౌహాన్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థవంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది" అని అన్నారు. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు -మిగతా 2లో

## ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలి: జైరాం రమేశ్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 16)

భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 23 సార్లు చెప్పారని, రానున్న శీతాకాల సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశంపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేశారు.భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే కారణమని డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఈ నెల 21న పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో కాంగ్రెస్ అధికార -మిగతా 2లో



## 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం.. 100 జిల్లాల్లో అమలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 16)

కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ.24వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు. 2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా దీన్ని చేపట్టనున్నారు. అలాగే, పునరుత్పాదక ఇంధనంలో ఎన్‌టీపీసీకి రూ.20వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, రోదసిలో 18 రోజులు గడిపి, అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగివచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

### 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' అమలు ఇలా..

వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల సదుపాయం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రూపొందించారు. ఈ కార్యక్రమం కోసం ఏటా -మిగతా 2లో

## అమరావతికి రెండో విడత నిధులు గ్రాంటుగా ఇవ్వండి: నిర్మలా సీతారామన్‌ను కోరిన చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 16)

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. సాస్కి కింద అదనంగా రూ.10వేల కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రెవెన్యూ లోటు-మిగతా 2లో

## అబద్ధాలు ప్రచారం చేస్తోన్న జగన్ మంత్రి నాదెండ్ల మనోహర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 16)

మాజీ సీఎం జగన్ వల్ల ఎలాంటి నష్టం జరుగుతుందో ప్రజలు గమనించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉండగా గుంతలు పూడ్చలేని ఆయన.. ఇప్పుడు ఎన్నికల హామీలపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధమని హామీ ఇచ్చారు.. చేశారా?అని నిలదీశారు. కాస్త సమయం పట్టినా ఇచ్చిన హామీలన్నీ తాము నెరవేరుస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ప్రజలు తమను గెలిపించారని మనోహర్ చెప్పారు.



# మంగళగిరిలో మరో 2వేలమందికి త్వరలో ఇళ్ల పట్టాలు

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి**

వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్మిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించాలని సూచించారు.

మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్, నూరు శాతం వీధిలైట్లపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేశ్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి–తాడేపల్లి

## మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 'హిందీ భాష'పై జగన్ ఏమన్నారంటే...!

మాతృభాషను తప్పనిసరిగా మొదటి భాషగా ఉంచాలని, రెండవ భాషగా హిందీ లేదా ఇతర భాషలను ఎంచుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. జగన్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, తాను చదువుకున్న పాఠశాలలో హిందీని మొదటి భాషగా నేర్చుకున్నానని, అయినప్పటికీ ఇంగ్లీష్ విద్య ద్వారా విద్యార్థులు ఎక్కువ అవకాశాలను సాధించవచ్చని పేర్కొన్నారు.

"ఇంగ్లీష్ మీడియం విద్యా వ్యవస్థ కొత్త మార్పుకు నాంది పలుకుతుంది. ఇది విద్యార్థులకు బంగారు బాట వేస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్డీఏ యేతర పక్షాలు చేస్తున్న వాదనలను జగన్ సమర్థించారు. అయితే, భాషా వివాదంపై రాజకీయ రంగు పులుముకోవడం కంటే, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యా విధానాన్ని రూపొందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి, "ఇప్పటికైనా మేల్కొని, తప్పులను సరిదిద్దుకోవాలి" అన్నారు.

# నిన్నటి ఆయుధాలతో నేటి యుద్ధం జయించలేం: సీడీఎస్ అనిల్ చౌహాన్

క్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు."యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థవంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించాం" అని చెప్పారు. భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. దానివల్ల దేశ అభివృద్ధి మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అమరావతికి రెండో విడత నిధులు గ్రాంటుగా ఇవ్వండి: నిర్మలా సీతారామన్‌ను కోరిన చంద్రబాబు

భర్తీకి 16వ ఆర్థిక సంఘానికి ఇచ్చిన వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని అభ్యర్థించారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక లోటును ఎదుర్కొంటోందని నిర్మల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. అమరావతి, పోలవరం నిర్మాణానికి కేంద్రం సహకరిస్తున్నందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.

## 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం.. 100 జిల్లాల్లో అమలు

రూ.24వేల కోట్లు వ్యయం చేయనున్నారు. మొత్తం 11 శాఖల్లో 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం, రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ధన్–ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫామెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షిస్తారు. దీని ద్వారా ఏటా 1.7కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నట్లు అంచనా.

## ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలి: జైరాం రమేశ్

పార్టీపై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. "భారత్–పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఇప్పటికి 23 సార్లు ఆయన ఆ మాట చెప్పారు. రానున్న శీతాకాల సమావేశంలో రాజ్యసభ, లోక్‌సభలలో ప్రధానమంత్రి దీనిపై సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారు" అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు

**ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు**



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 16) కందుకూరు అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు అందులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయుట కొరకు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు శాఖమూరు పార్కులో 6.8 ఎకరాలు స్థలాన్ని కేటాయించినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్‌కు ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అమరావతిలో స్థలం కేటాయించి ఆపత్రాన్ని మంగళవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆర్యవైశ్య కార్పొరేషన్ డుండి రాకేష్ కు అందజేశారు. ఈ స్థలం కేటాయింపులు ముఖ్యపాత్ర వహించిన డుండి రాకేష్ కు ఆర్యవైశ్యుల తరఫున ధన్యవాదాలు. నిస్వార్థంగా తెలుగువారి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరజీవి స్మృతి వనం భవిష్యత్తులో ఒక పెద్ద పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని కేశవరావు ఆకాంక్షించారు.

## ఖరీఫ్ సీజన్‌కు ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 16) మండలంలోని ఇప్పగుంట ,చౌటపాలెం గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రాము మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకు పంట నమోదు కార్యక్రమం సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు, ఖరీఫ్ రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు ధాన్యం అమ్ముకోవటానికి, ప్రకృతి వ్యాపార రీత్యా వల్ల వచ్చే పంట నష్టం, పంట పండగ పోతే ఇన్సూరెన్స్ బ్యాంకు నుండి పంట రుణాలు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చని ఆయన తెలిపారు. అనంతరం చౌటపాలెం పశు వైద్యాధికారి పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పశువులలో వచ్చు వ్యాధులను గురించి వివిధ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇప్పగుంట గ్రామ సహాయకురాలు బ్రాహ్మణి, చౌటపాలెం గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుప్రజ, ప్రియాంక, గ్రామ పెద్ద ఉన్నం శ్రీనివాసులు, రైతుల పాల్గొన్నారు.

# ప్రాథమిక సర్వే 21నుంచి నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 16)

బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం ఈనెల 21వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4 కార్యక్రమం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించే ఉద్యోగులకు ఈ నెల 14 నుంచి 17 తేదీ వరకు శిక్షణలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. శిక్షణలు ముగియగానే సర్వే ప్రారంభించాలన్నారు. ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు బంగారు కుటుంబాల అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శీలు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే గాకుండా, సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలన్నారు. ఆ కుటుంబాలలోని యువత నైపుణ్యాల అభివృద్ధి, జీవనోపాధి బాధ్యత మార్గదర్శీలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగమేళాలు, కెరియర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గ నిర్దేశం చేయాలన్నారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగినట్లు నిర్ధరించడానికి 523 అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నాణ్యమైన సేవలు అందించలేని మార్గదర్శీలను తొలగించాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శీల అనుసంధాన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు అందుబాటులో ఉన్న వనరులు, సద్వినియోగం చేసుకునే అంశాలపై పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఉన్నవారు అందించే ఆర్థిక సహాయం పరిమితి అధికంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులను సమకూర్చే ప్రక్రియ వేగంగా



చేయాలని పి4 విధానం రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ చెప్పారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. మార్గదర్శీలు దత్తత తీసుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు బంగారు కుటుంబాలకు సమాచారం అందిస్తామన్నారు. మార్గదర్శీల నుంచి సహాయం అందిన వెంటనే సంబంధిత సమాచారాన్ని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. కె.పి.ఐ.సి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఏపీ టి ఎఫ్ ఆర్ 1.54 శాతం ఉండగా, పెరుగుదల సాధారణ స్థాయికి చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేంరాజు, డియర్ శ్రీనివాసరావు, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజారెడ్డి పాలనతో రాష్ట్రాన్ని స్వరనాశనం చేసిన జగన్

**జగన్ ఇదే ధోరణి కొనసాగిస్తే**

**11 నుంచి 1కి పడిపోవడం ఖాయం**

**సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ**

**ప్రమాణస్వీకారంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 16)



రాజారెడ్డి పాలనతో రాష్ట్రాన్ని స్వరనాశనం చేసిన జగన్ ఇంకా ఇదే ధోరణి కొనసాగిస్తే 11 నుంచి 1కి పడిపోవడం ఖాయమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. వైకాపా నాయకులు ఇంకా "నరకండి, చంపండి" అనే భాషతో రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, ఈ విధమైన ప్రవర్తనను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈసీ కూడా విషయాన్ని తీవ్రంగా తీసుకుని ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని కోరారు. బాపట్ల జిల్లా సంతమాగులూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా తేలప్రోలు రమేష్ ప్రమాణం చేస్తే, పాలక మండలి సభ్యులు కూడా అదే కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన జీవీ రాజారెడ్డి పాలనను గుర్తు చేస్తూ, జగన్ పాలనలో రాష్ట్రం స్వరనాశనానికి గురయ్యిందని విమర్శించారు. వ్యవస్థలు దెబ్బతినేలా చేశాడని, ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి ఏకపక్షంగా పనిచేశాడని మండి పడ్డారు. అందుకే ప్రజలు ఈ రకమైన నాయకత్వాన్ని తిరస్కరించారని, 151 సీట్ల నుంచి 11కి పడిపోవడం దానికి నిదర్శనమన్నారు. ఆ గతాన్ని గుర్తు చేసుకుని ఇకనైనా జగన్ తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు అంశంపైనా మాట్లాడిన జీవీ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెల్లించిన ధరకు ఈ పొగాకు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు మేలు జరిగిందని అన్నారు. ఇకపై రైతులు మరింత లాభదాయకమైన పంటలవైపు దృష్టి సారించాలన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆగస్టు 15 నుండి ఒంగోలులో పుస్తక మహోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)

ఒంగోలులో మూడవ పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శి లక్ష్మయ్య, మనోహర్ నాయుడు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుండి 24వ తేదీ వరకు విజయవాడ బుక్ ఫెస్టివల్స్ సొసైటీ (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అంతా నా ఇష్టం

**అర్ధరాత్రి దాటిన తర్వాత ఆక్రమణల తొలగింపు**
**కమిషనర్ వ్యవహారంపై పట్టణంలో జోరుగా చర్చ**
**అధికార పార్టీ నాయకుల్లోనూ కమీషనర్ తీరుపై ఆగ్రహం**
**సిఫార్సు చేయిస్తే మరో రెండు అడుగులు కూలదోస్తా**
**భగ్గుమంటున్న వ్యాపారులు**
**కొలతలతో పని లేకుండా కక్ష సాధింపు చర్యలకు దిగుతున్న కమిషనర్**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)

ఎక్కడైనా ఎమ్మెల్యేకు మంచి పేరు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తారు. ఎందుకంటే ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పరిధిలో పోస్టింగ్ కోసం వారు చెప్పే మాయమాటలు అవే... మీరు మాకు పోస్టింగ్ ఇవ్వండి మీకు మంచి పేరు తెస్తామని పోస్టింగ్ వేయించుకుంటారు. ఇక పోస్టింగ్ వచ్చిన తరువాత వారి అసలు రంగు బయటపెడతారు. ఆ కోవలోకే పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చెందిన వారు. వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 10 నెలల పాటు పోస్టింగ్ కోసం పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి వేచి చూశారు. ఈ క్రమంలో పది నెలల అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి పొదిలి కమిషనర్‌గా పోస్టింగ్ తీసుకున్నారు. అయితే ఈ క్రమంలో పొదిలిని గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి చేస్తానని, పట్టణంలో జరిగిన ఆక్రమణలను తొలగించి సుందరంగా తీర్చిదిద్దుతానని నమ్మబలికారు. ఆయన మాటలు నమ్మిన ఎమ్మెల్యే ఆశీస్సులతో ఏప్రిల్ 23న పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆక్రమణల తొలగింపుకు తొలి ప్రాధాన్యత ఇచ్చారు. ఈ క్రమంలో అమ్మవారిశాల వీధి ఆక్రమణల తొలగింపు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో ఓబులశెట్టి వారి వీధి, తహశీల్దార్ వీధిలో ఏళ్ళ తరబడి మురుగు నీటి కాలువ సమస్యకు పరిష్కారం చూపారు. ఊరి చివరకు వెళ్ళి రెండు వైపులా చెట్లను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఇక అక్కడ నుంచి ఆయనకు ఇష్టం వచ్చినట్లుగా ఎటువంటి కొలతలు లేకుండా ఇష్టానుసారంగా మూడు రోజులకో సారి ఆక్రమణల తొలగింపులు చేపట్టారు. దాదాపు 80 రోజులు గడుస్తున్నా ఇంకా పొదిలి నగర పంచాయతీలో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ 40 శాతం దాటలేదంటే అతిశయోక్తి కాదు. కమిషనర్‌ను ప్రశ్నించిన వారి పై కక్షసాధింపు చర్యలకు పూనుకుంటున్నట్లు కొన్ని సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. అధికార పార్టీ నాయకుడి ఇంటికి ఉన్న అక్రమ సాగర్ కుళాయి కనెక్షన్ తొలగించి అధికార పార్టీ నేతలకే చుక్కలు చూపించాడు. పైగా పట్టణంలో ఎవరైనా ఆక్రమణ దారులు అధికార పార్టీ నాయకుల చేత సిఫారసులు చేస్తే మరో రెండు అడుగులు లోపలికి కొడతానని వ్యాపారులను




హెచ్చరిస్తున్నారు. దీంతో గత్యంతరం లేక వ్యాపారస్తులు తమ వ్యాపారాలను పోగొట్టుకోలేక మౌనంగా ఉంటున్నారు. అయితే వ్యాపారస్తులందరూ మూకుమ్మడిగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం అధికార పార్టీ కి గట్టి షాక్ ఇవ్వాలని డిసైడ్ అయినట్లు నగర పంచాయతీలో జోరుగా ప్రచారం సాగుతుంది. కావాలనే తమ పై కమిషనర్ కక్ష గట్టి ఆక్రమణల తొలగింపు పేరుతో తనకిష్టం వచ్చినట్లు తొలగింపులు చేస్తున్నారని మండిపడుతున్నారు. మంగళవారం అర్ధరాత్రి విశ్వనాధపురంలోని మెయిన్ రోడ్డులో బస్టాండ్ ఎదురుగా గల రెండు షాపుల వారితో ఏం జరిగిందో ఏమో తెలియదు కాని పొదిలి పట్టణంలో జరిగిన ఆక్రమణల తొలగింపులో ఏ షాపును అంతలా కూల్చలేదంటే ఆశ్చర్యాన్ని కల్గించకమానదు. కేవలం ఓ రెండు షాపులను మాత్రం వారి మెట్ల వరకు కూల్చడంతో పొదిలిలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. కేవలం కమిషనర్ కక్ష సాధింపుగా మాత్రం తొలగించినట్లు అటు ప్రజలు, ఇటు అధికార పార్టీ నాయకులు చర్చించుకోవడం గమనార్హం. వాస్తవానికి ఆ రెండు షాపులను కొట్టిన విధంగానే పట్టణంలో ఆ రోడ్డు మొత్తం కొట్టినట్లైతే ఎవరూ ప్రశ్నించరు. కాని చిన్న బస్టాండ్ సెంటర్ నుంచి మార్కాపురం అడ్డ రోడ్డు వరకు గల వ్యాపార సంస్థల్లో ఏ షాపును కూడా ఆ స్థాయిలో తొలగించలేదంటే కమిషనర్ వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రశ్నిస్తే మరో రెండు అడుగులు లోతుగా కొడతానని హెచ్చరించడం పై వ్యాపారస్తులు పెదవి విరుస్తున్నారు. పోని ఆక్రమణల తొలగించిన వెంటనే ఏమైనా సైడ్ డ్రైన్లు వేస్తారా అంటే నగర పంచాయతీలో నిధులు లేవని వారే సమాధానమిస్తున్నారు. మరి నిధులు లేనపుడు ఈ తొలగింపులు దేనికని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు కొడుతున్న వరకు ఆక్రమణల తొలగింపు ముగుస్తుందా లేక ప్రభుత్వం పొదిలి పట్టణంలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులకు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేస్తే మరలా ఆక్రమణల పేరుతో ఇంకెంత లోతుగా కూలదోస్తారో వేచి చూడాల్సిందే...! ఇప్పటికైనా అధికారులు రోడ్డు మధ్య భాగం నుంచి కుడి, ఎడమ ల వైపు ఎన్ని అడుగులు కూలుస్తారో తెలియజేస్తే స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు వ్యాపారస్తులు సిద్ధంగా ఉంటారు. అలా కాకుండా రోజుకో లెక్కన ఇష్టం వచ్చినట్లు కూలదోస్తుంటే ప్రజలు మరో ఆలోచన చేసే ప్రమాదం లేకపోలేదు.... మరి ఆ దిశగా అడుగులు వేస్తారో లేక మా ఇష్టం వచ్చినట్లు మేం కూలదోస్తామంటారో వేచి చూడాలి మరి...!

## అవార్డును చీరల నేతలకు అంకితం చేస్తున్నా

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 16)

'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి" పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరల చేనేతలకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. కుప్పడం పట్టు చీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయస్థాయి అవార్డును అందుకుని బాపట్లకు చేరిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి సన్మానించారు. శాలువలు కప్పి, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా చేనేతల కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వారు పడుతున్న కష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలు ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో వెలుగులోకి వచ్చిందన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డు, గౌరవం చేనేతలకే చెందుతుందన్నారు. (తరువాయి 4లో...)

## పొగాకును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం ఇదే తొలిసారి

**పొగాకు, కోకో, మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం**
**పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్న**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 16)

పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు. రైతులు తీసుకొచ్చిన నల్లబర్లీ పొగాకును ఇరువురు మంత్రులు పరిశీలించారు. అనంతరం సంతమాగులూరు నూతన మార్కెటింగ్ యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కమిటీ సభ్యులు పదవులను అలంకరణగా భావించకుండా.. బాధ్యతగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని కోరారు. 'రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు, కోకో, మామిడి అధిక దిగుబడి వచ్చాయి. దీంతో రైతులకు మార్కెట్ లో సరైన ధర దక్కలేదు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పొగాకు కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 270 కోట్లు కేటాయించింది. దేశ చరిత్రలో పొగాకు కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం ఇదే తొలిసారి. (తరువాయి 4లో...)

## విద్వేష రాజకీయాలు.. ఫ్యాక్షన్ డైలాగులా..!

**వైసీపీ పై మంత్రి పార్థసారథి నిప్పులు**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 16)



వైసీపీ చేస్తున్న రాజకీయాలపై మంత్రి కొలుసు పార్థసారథి నిప్పులు చెరిగారు. వైసీపీ విద్వేష రాజకీయాలు చేస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మలను కూడా గాయపరిచేలా దిగజారుడు వ్యాఖ్యలు చేస్తోందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చీరాలలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతల భాష, తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యత గల నాయకులు వాస్తవాలను విస్మరించి మాట్లాడుతున్నారు. గత ఐదేళ్లలో ఏం చేశారో చెప్పుకోలేక, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విద్వేషాలు రెచ్చగొడుతోంది" అని పార్థసారథి మండిపడ్డారు. "రప్పా రప్పా నరుకుతాం", "కంటితో చంపేస్తాం" వంటి ఫ్యాక్షన్ డైలాగులు రాజకీయాల్లోకి ప్రవేశపెట్టి స్థాయిని దిగజారుస్తున్నారని, ఇలాంటి నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సినిమాల డైలాగులతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని మంత్రి పిలుపునిచ్చారు.

**"రెడ్ బుక్" బూటకం..**

**మద్యం దోపిడీపై వైకాపా మౌనం ఎందుకు?**

"రెడ్ బుక్ రాజ్యాంగం" అంటూ వైకాపా చేస్తున్న ప్రకటనలు పచ్చి అవాస్తవాలని పార్థసారథి కొట్టిపారేశారు. "మా కూటమి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తోంది. వైకాపా (తరువాయి 4లో...)

# అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీకి నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 16)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ కి నియామక పత్రాలు అందజేశారు. చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా దొండపాటి వెంకటేశ్వర్లుకి మిగతా కార్యవర్గానికి నియామక పత్రాలు ఎమ్మెల్యే వారి చేతుల మీదగా అందుకున్నారు. మార్కెటింగ్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యేని సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం ఆర్టిసి బస్టాండ్ లో రెండు నూతన బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# నగర పంచాయితీలో మోగిన సమ్మె సైరెన్

**రేపటి నుంచి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె**

**పొదిలి కమీషనర్‌కు వినతిపత్రం అందించిన కార్మికులు**

**తమ డిమాండ్స్ నెరవేరేంత వరకు విధులకు హాజరుకామని**

**తెల్చిన కార్మిక సంఘాలు**

**ప్రత్యామ్నాయాల పై దృష్టి పెట్టని అధికారులు**

**నేటి నుంచి వీధులలో ఎక్కడి చెత్త అక్కడే**





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)

పొదిలి నగర పంచాయితీ కార్మికులు గురువారం విధులకు హాజరుకామని నగర కమీషనర్ కెవెల్ నారాయణరెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా తాము విధులకు గైర్హాజరు అవుతున్నట్లు కార్మికులు తెలిపారు. ప్రధాన సమస్యలు పనిభారం తగ్గించడం, పట్టణ పరిధి పెరిగిన పారిశుద్య కార్మికుల సంఖ్య పెంచకపోవడం, ఆప్టస్ నుంచి కార్మికులకు రావలసిన నగదు రాకపోవడం, నగరపంచాయితీ లో పనిచేస్తున్న ఎస్సి, ఎస్టి కుటుంభాలకు ఉచిత విద్యుత్ కు అనర్హులుగా ప్రకటించడం, తల్లికి వందనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక పోవడం వంటి వాటిపై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు ఎఐటియుసి నాయకులు ఎం రమేష్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయ డిమాండ్లను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పొగాకును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం ఇదే తొలిసారి







మామిడికి కిలోకు రూ. 4 ఇచ్చి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది." అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ. 3వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కేవలం పెన్షన్ల కోసమే రూ.33,000 కోట్లు వెచ్చిస్తోందని స్పష్టం చేశారు. దీపం పథకంతో ఉచిత గ్యాస్ అందించడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్నికూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనంలో భాగంగా రూ.15,000 తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అచ్చెన్నాయుడుతో కలిపి వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. 18 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజల పక్షాన 154 మందితో ఐదేళ్లు పోరాడామన్నారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ఐదేళ్లు పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పోలవరం వ్యయం నేడు రెట్టింపు అయ్యిందని విమర్శించారు. వెయ్యి మెగావాట్ల పోలవరం విద్యుత్ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి నాశనం చేసినట్లు విమర్శించారు. జగన్ రెడ్డి మాటలు విని వైసీపీ కార్యకర్తలు బెట్టింగ్లల్లో ప్రాణాలు తీసుకున్నారని అన్నారు. వారి పరామర్శ కోసం జగన్ రెడ్డి రోడ్డు మీదకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత కారు కింద పల్నాడు ప్రాంత కార్యకర్త పడినా... పక్కన పడేసి వెళ్లిపోవడం, ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి బాధ్యతను తెలియజేస్తుందని చెప్పారు. ఎవరు సీఎంగా ఉంటే అందరికీ మంచి జరుగుతుందో ప్రజలకు తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్లకు పైగా వెచ్చించి కాలువలకు మరమత్తులు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో రైతులు ఎక్కువగా ఎన్ఎస్పీ కెనాల్ పైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో పూడికను కూడా తీయలేదన్న గొట్టిపాటి కూటమి ఏడాది పాలనలోనే అద్దంకి నియోజకవర్గంలో మైనర్లతో మేజర్లకూ మరమత్తులు చేసి వ్యవసాయ సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు.

**జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అనర్హుడు...**

జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అనర్హుడని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. సంతమాగులూరు పొగాకు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో తనను, చంద్రబాబు నాయుడుని కక్ష కట్టి మానసికంగా హింసించి జైలుపాలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం తయారు చేసింది, అమ్మింది కూడా జగనే అన్నారు. మద్యం కుంభకోణం ద్వారా రూ.32 వేల కోట్లు దోచుకున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. అధిక దిగుబడి పంటల విషయంలో అన్నదాతలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. పొగాకు అధిక దిగుబడి, బర్లీ పొగాకు విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన దృష్టికి తీసుకు రాగానే సీఎం చంద్రబాబుకు చెప్పానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పొగాకు కొనుగోళ్లకు రూ.270 కోట్లు విడుదల చేశారన్నారు. అదే విధంగా కోకో పంటకు అదనంగా రూ.50, మామిడి పంటకు అదనంగా రూ.4 ఇచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా వారిని ఆదుకుని పంట కొనుగోలుకు ఉన్న ఇబ్బందులను తొలగించామన్నారు. అదే విధంగా మంత్రి గొట్టిపాటి తన దృష్టికి తీసుకువచ్చిన గోడౌన్లు, మిర్చి యార్డ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు ఏఎంసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి ఒంగోలులో పుస్తక మహోత్సవం



మరియు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ గ్రంథాలయ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా.పుస్తక మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికను బుధవారం ఒంగోలు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఆగస్టు 15 నుంచి 24వ తేదీ వరకు పుస్తక మహోత్సవాన్ని పివిఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మూడవ పుస్తక మహోత్సవాన్ని ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో ప్రముఖ పబ్లిషర్స్ వంద స్టాల్స్ వరకు ఏర్పాటు చేస్తారన్నారు. ప్రతిరోజూ సాయంత్రం సాహిత్య, సాంస్కృతిక వ్లిన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీంతోపాటు సైన్స్ ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుక్ రీడింగ్‌పై మక్కువ పెంచాలనే ఉద్దేశంతో ఈ పుస్తక మహోత్సవాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గోడపత్రిక ఆవిష్కరణలో కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు నాయక్, కార్యదర్శి ఆర్ రామకృష్ణ ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి అలుగుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డును చీరల నేతలకు అంకితం చేస్తున్నా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

కుప్పడం పట్టు చీరలను ఆన్ లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. సూర్యలంక బీచ్, వాడరేవు బీచ్ వద్ద, చీరాల పట్టణం, బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో కుప్పడం పట్టు చీరల ప్రదర్శన, అమ్మకాలు జరపాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా సంబంధిత నాలుగు ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటుచేసి, వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశమంతా ప్రాచుర్యం పొందిన కుప్పడం పట్టు చీరల ఉత్పత్తి విస్తృతం కావాలని, చేనేత కుటుంబాల్లోని నిరుద్యోగులు ఆసక్తిగా చేనేత వృత్తిలోకి అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి ధరలు రావాలి, చేనేత వృత్తి లాభదాయకంగా మారాలి, చేనేతలకు మరింత ప్రయోజనం కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్వేష రాజకీయాలు.. ఫ్యాక్షన్ డైలాగులా..!

చెబుతున్న 'రెడ్ బుక్' అనేది గత ఐదేళ్లలో వారు చేసిన తప్పులకు సంబంధించిన పద్దు పుస్తకం మాత్రమే" అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా మద్యం వ్యాపారంలో వేల కోట్లు దోచుకుని, ఆ డబ్బును దుబాయ్‌కు తరలించారన్న ఆరోపణలపై వైకాపా ఎందుకు సమాధానం చెప్పడం లేదని మంత్రి నిలదీశారు. మద్యం కేసుల్లో పోలీసులు, కోర్టులు చర్యలు తీసుకుంటున్నా వైకాపా నేతలు నోరు మెదపడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా కాకుండా, కేవలం చట్ట ప్రకారం మాత్రమే వ్యవహరిస్తోందని పార్థసారథి పునరుద్ఘాటించారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలని చూసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)

మండలంలోని మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు దర్శి కె బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్‌కి సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతు వాటా ప్రీమియంను రైతులే స్వతహాగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. ప్రకాశం జిల్లాలో వరి,కంది,సజ్జ, నువ్వులు, మినుములు, పత్తి , ఎండుమిరప మొదలైన పంటలును పంట బీమా పథకం కింద ప్రభుత్వం అవకాశం కల్పించినట్లుగా తెలిపారు. ఈ పంటలన్నింటికీ బీమా చెల్లించేందుకు తుది గడువు జూలై 31 వరకు మరియు వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు తుది గడువుగా ప్రకటించారు అని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా ఖరీఫ్ 2025 పంటల బీమాకి నమోదు చేయదలసిన రైతులు పంటలు సాగు చేసిన తరువాత రైతు యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు, పంట ధ్రువీకరణ పత్రము, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని మీ దగ్గరలో ఉన్నటువంటి మీ సేవా లేదా కామన్ సర్వీస్ సెంటర్ మొదలైన చోట్ల పంటల బీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా సాగు చేసిన పంటను ఈ పంట లో కూడా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.

**రైతు వాటా ప్రకారం చెల్లించాల్సిన ప్రీమియం**

పంటల వారీగా వరి పంటకు ఎకరానికి రూ.860, కంది పంటకు రూ.430, సజ్జ పంటకు రూ.156, మినుము పంటకు రూ.205, నువ్వుల పంటకు రూ.180, పత్తి పంటకు రూ.2100, ఎండుమిరపకు రూ.4500లు ఒక ఎకరాకు చొప్పున చెల్లించి పంటల బీమా లో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ కౌలు కి సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలియచేసారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలన్నారు.

**కౌలు కార్డు ఉపయోగాలు**

ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయం లలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ గారు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, గ్రామవ్యవసాయ సహాయకులు పి.సుమన్ సుకుమార్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.








# రెవెన్యూ సమస్యల వలన లబ్ధిదారుడు ఇబ్బంది పడకూడదు

## సీసీఎల్ఏ కమిషనర్ ప్రభాకర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 16)

ఏ ఒక్క లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన ఇబ్బంది పడకూడదని సీసీఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాజధాని అమరావతి నుండి బుధవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్టు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సంవత్సరం నవంబర్ మాసం నాటికి ప్రభుత్వ భూములు అన్ని రీసెర్వే పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు సానుకూలంగా స్పందించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, రెవెన్యూ సమస్యల వలన ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి అధికారులకు తెలిపారు. సర్వే శాఖ మరియు తహసీల్దారులు




ఆధార్ వెరిఫికేషన్ చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 20వేల ఆధార వెరిఫికేషన్ పెండింగ్ ఉందని, మొత్తం మీద రాష్ట్రంలో 5 లక్షల 51 వేల ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి మండల తహసీల్దారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ఈనెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు మరియు తహసిల్దారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల వారీగా ఆధార్ సీడింగ్ పై స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆధార్ పెండింగ్ లను పరిష్కరించాలన్నారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్లు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మరణాలకు సంబంధించిన నివేదికపై విఆర్వోలు తనిఖీ చేసి వాటిని పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంకు అర్హత ఉండి జాయింట్ ఎల్ పి ఎం వలన అనర్హులుగా ఉన్నాయెడల వాటిని ప్రత్యేకంగా హాజరై పరిష్కరించాలన్నారు. లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంలో రెవెన్యూ మరియు సర్వే శాఖ వలన అనర్హులైనారని రాకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజు తహసిల్దార్లను కలిసి సమస్యలను తెలుసుకొని ప్రతిరోజు ఆన్ లైన్ డేటా ఆధారంగా మండల స్థాయి, గ్రామస్థాయిలలో సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామంలో రీ సర్వే పూర్తి చేయాలన్నారు. రీ సర్వే పూర్తి చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. వీలైనంతవరకు భూముల మ్యూటేషన్ లో నిజమైన భూ యజమాని పేరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ, కాలనీలోనూ ప్రభుత్వ భూములను గమనించి ఆ గ్రామాలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం మధ్యవర్తిత్వం అనే అంశంపై అవగాహన ర్యాలీ




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 16)

దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి కోర్టు నుండి పామూరు బస్టాండ్ వరకు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు,ప్యానల్ న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీరీలు డోర్ టు డోర్, బస్టాండ్, ప్రధాన కూడలిలలో ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి అవగాహన కలిగించారన్నారు. కోర్టు ప్రాంగణం నందు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలపై స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు ప్రతి రోజు అవగాహన కల్పించామన్నారు. మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యలు త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయ సహాయం కోసం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఖాజావలి, న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు, పారా లీగల్ వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది,కోర్టు సిబ్బంది, మహిళా పోలీస్‌లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ కళాశాలలో ఐఈఈఈ సినర్జి 2025



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ సినర్జి 2025 నిర్వహించారు. రామానుజన్ సెమినార్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఐఈఈఈ కౌన్సిలర్ డాక్టర్ సి.హెచ్. హిమబిందు పాల్గొన్నారు. ఐఈఈఈ సొసైటీలో విద్యార్థులు భాగస్వాములై ఉంటారు. కార్యక్రమం లో భాగంగా ఇప్పటి వరకు ఛైర్మన్ గా వ్యవహరించిన విద్యార్థి చదువు పూర్తి చేసుకుని వెళ్తూ ఈ ఏడాది నాలుగో సంవత్సారానికి వచ్చిన విద్యార్థులకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రిన్సిపల్ హనుమంతరావు ఐఈఈఈ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రాజెక్ట్ లు, పేపర్ పబ్లిషింగ్ తదితర అంశాలకు ఐఈఈఈ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం మాట్లాడిన ఐఈఈఈ కౌన్సిలర్ హిమబిందు ఈ సొసైటీ ద్వారా ఇప్పటికే ఎన్నో ఫండింగ్ ప్రాజెక్ట్స్ కూడా వచ్చాయని అన్నారు. కొత్తగా ఎన్నికైన స్టూడెంట్ వాలంటీర్లను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వోడీలు డాక్టర్ బుజ్జిబాబు, డాక్టర్ జీఎల్ వి ప్రసాద్, డాక్టర్ సెంథిల్, డాక్టర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో విన్యాసాలు నెల రోజుల కాలం వృథా



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 16)

విద్యారంగంలో మార్పుకు శ్రీకారం చుడుతున్న పాలకులు నెల రోజులు కాలం గడిచినా డిగ్రీ విద్యార్థుల అడ్మిషన్స్ ప్రక్రియను ప్రారంభించలేదు. దీని కారణంగా డిగ్రీ విద్యార్థుల విలువైన నెలరోజుల కాలం వృథా అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానంలో భాగంగా 2023- 2024 నుండి డిగ్రీలో సింగిల్ మేజర్ విధానాన్ని ప్రవేశపెట్టడం.. జరిగింది. ఇప్పుడు చంద్రబాబు హయాంలో 2025 -2026 విద్యాసంవత్సరం నుండి డబల్ మేజర్ విధానాన్ని ప్రవేశపెట్టడం గురించిన చర్చ జరుగుతున్నది. దీనికి సంబంధించి స్పష్టత కరువైనందున రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన అడ్మిషన్స్ ప్రక్రియను ప్రారంభించకుండా నెల రోజుల విలువైన కాలాన్ని వృథా చేసింది. సింగిల్ మేజరా, డబల్ మేజరా అనే మీమాంస ద్వారా విద్యార్థులను అయోమయానికి గురిచేస్తుంది. తక్షణమే విద్యారంగ నిపుణులతో చర్చించి ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించి డిగ్రీ విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని ప్రకాశం జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పీవీ శేషయ్య కోరుతున్నారు.

రెండేళ్లుగా చెల్లించని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు

**అధ్యాపకుల ఆకలి కేకలు**

**విద్యార్థులకు టీసీల తిప్పలు :** పాలకులు తమ వర్గ ప్రయోజనాల కోసమే తెచ్చిన రియంబర్స్మెంట్ విధానాన్ని గత రెండేళ్లుగా అమలు చేయనందున బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోయినవి. దీనితో కాలేజీల నిర్వహణ కష్టతరంగా మారింది. ఆయా కళాశాల యాజమాన్యం నుండి అధ్యాపకులకు నెలవారి జీతాలు చెల్లింపు లేనందున కుటుంబాలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నవి. సిగ్గు శరం వదిలిన ప్రజాప్రతినిధులు నెలవారి తాము ప్రభుత్వం నుండి జీతాలు పొందుతూ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న అధ్యాపకులను పస్తుపెడుతున్నారు.ఆయా విద్యా సంస్థల యజమానులు ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్మెంట్ రానందున విద్యార్థులుగా మీరే ఫీజులు చెల్లించి, టీసి లు, మార్క్ లిస్టులు పొందాలని వత్తిడి పెడుతున్నారు. పై చదువులకు వెళ్లేవారు స్థానిక కళాశాల ఫీజు బకాయిలు కట్టలేక, టీసి మార్క్స్ లిస్టును పొందలేక ఇబ్బందులు పడుతున్నారు.

**నిద్రావస్తలో విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు..** నెల రోజులుగా డిగ్రీ విద్యార్థుల అడ్మిషన్స్ ప్రారంభం కాకపోయినా, ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోయినా, రాష్ట్ర వ్యాప్త విద్యార్థి ఉద్యమానికి వామపక్ష విద్యార్థి సంఘాలు ఎందుకు శ్రీకారం చుట్టలేదు. మేము ఉన్నది మీ కొరకేబి మీ హక్కుల పరిరక్షణ కొరకేబిమీ వెంటే మేము అంటూ ఊదరగొట్టిన ప్రజాప్రతినిధులు , భద్రత లేని కొలువులు చేస్తున్న ప్రైవేట్ రంగ ఉద్యోగులు కార్మికులకు, వారి కాళ్లలో ముల్లు గుచ్చుకుంటేబి పంటితో తీస్తామన్న ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్సీ అభ్యర్థులు కూడా నోరు మెదపడం లేదు. కనీసం కార్యాచరణలో కూడా లేరు. కనుక ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు తమ పాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలని పీవీ శేషయ్య కోరారు..

# రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని వినియోగించుకోవాలి

## ఏవో వెంకటేష్






(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 16)

మండలంలోని గుండ్లసముద్రం రైతు సేవా కేంద్రం నందు బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ నందు పంటల భీమా చేసుకోవడానికి 6 రకాల పంటలను నోటిఫైడ్ క్రాప్స్ గా ప్రభుత్వం వారు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ నోటిఫైడ్ క్రాప్స్ కి రైతు ప్రీమియం ఒక ఎకరానికి కందికి రూ.430, వరికి రూ.860, సజ్జకి రూ.156, మిరపకి రూ.4,500లు, మినుముకి రూ.205లు, నువ్వులకి రూ.180లుగా రైతు వాటా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మద్రిపూడి మండలంలోని ఖరీఫ్ 2025 సీజన్లో పై ఆరు రకాల పంటలను వేసిన మరియు వేయబోవు రైతులు మీ దగ్గరలోని గ్రామ వ్యవసాయ సహాయకుని (వి ఏ ఏ) సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రం పొంది, జులై 31 లోపు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ వద్ద కానీ లేదా మీ సేవ కేంద్రాల వద్ద రైతులు స్వచ్ఛందంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలోకి రైతులు ప్రీమియం చెల్లించి నమోదు కావాలని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలోకి నమోదైన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యాన విస్తరణ అధికారిని ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రఘువీర్, రైతులు పాల్గొన్నారు.

# ఎరువులు- పురుగు మందుల దుకాణాలలో తనిఖీలు



(షణ్ముఖ వెలుగు, నుజండ్ల, జులై 16)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశాల మేరకు అంతర జిల్లా కమిటీలుగా ఏర్పాటైన అధికారులు ఏలూరు జిల్లా కోట రామ చంద్రపురం సహాయ వ్యవసాయ సహాయకులుపి జి బుజ్జి బాబు విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ ఉమర్ మరియు నూజండ్ల మండల వ్యవసాయ అధికారి శ్రీ ఆంజనేయులు నాయక్ నుజండ్ల మండలం పరిధిలోని , ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలు లో తనిఖీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించటం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా దుకాణాలలో స్టాక్ బుక్స్, బిల్లులు, ఇన్వాయిస్ మరియు భౌతిక నిల్వలు పరిశీలించటం జరిగినది. ఇందులో భాగంగా ఎరువులు రైతులకు అమ్మకాలు జరిపి అదే విధంగా పురుగు మందులు విత్తనాలు కు సంబంధించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ పరిశీలించటం జరిగినది. అదే విధంగా స్టాక్ వివరాలను ప్రతి రోజు స్టాక్ బోర్డు నందు ప్రదర్శించాలని, మరియు ప్రభుత్వ అనుమతి ఉన్న పురుగు మందులు, విత్తనాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులు అందరూ కూడా ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఎరువుల కట్టల మీద ముద్రించినటువంటి ధరలకే కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటపుడు అధీకృత డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని మరియు పాకెట్ మీద ఉన్న లాట్ నెంబర్ మరియు కొనుగోలు రసీదు మీద లాట్ నెంబర్ కూడా ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన చుండూరి రవిబాబుబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)



తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న పార్టీ స్థితి గతులను, ప్రజలలో ఉన్న కూటమి ప్రభుత్వ వ్యతిరేకతలను గురించి అధినాయకుడికి వివరించారు. అదే విధంగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రోగ్రామ్‌కి వస్తున్న రెస్పాన్స్‌ని అధినాయకుడికి తెలియజేశారు. ఈ సందర్భంగా వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇదే విధంగా ప్రజలలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ప్రజల పక్షాన నిలబడి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మైన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వైవి రమణారెడ్డి, కంభం మాజీ ఎఎంసి ఛైర్మన్ వై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 16)

మండలంలోని పలు ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు బుధవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులను రైతులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బుజ్జి భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎల్‌వోలకు శిక్షణ





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 16)

రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీఅండ్ఎలక్షన్ మేనేజ్మెంట్ వారి ఆదేశాల మేరకు బీఎల్‌వో బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల జాబితా నిర్వహణ ఎలక్ట్రోరల్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కొండేపి 110 ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గలో బీఎల్‌వోలకు బ్యాచ్ లవారీగా రోజుకి 50 మందిచొప్పున కొండపి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండపి మండల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులతో శిక్షణ కార్యక్రమం జరిగింది ఫారం 6ఫారం 7ఎలా పూరించాలి 11211 సర్వే చేసి చనిపోయిన వారి ఓట్లు డబల్ ఓట్లు పర్మినెంట్‌గా వారి ఓట్లు కుటుంబం సంబంధించిన ఓట్లు ఒకే బూత్ నందు వరుస క్రమంలో వచ్చే విధముగా చూడటం ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారు చేయటం వంటివి ఈ శిక్షణ కార్యక్రమంలో బి ఎల్ వో కిఅధికారులకు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్, తహసీల్దార్ కొండపి మండల వి. బ్రహ్మయ్య, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ కొండపి మండల ఎలక్షన్ సూపర్వైజర్ ,ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఉప్పలపాటికి, యలమందుల రెహముల్లాకి శుభకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 16)

నూతన పామూరు మండల సింగిల్ విండో అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబుకి, డైరెక్టర్ యలమందుల రెహముల్లాకి శు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 278 బూత్ ఇంచార్జ్ నీరుకట్టు రసూల్, వార్డ్ మెంబెర్ ఆవుల నారాయణ, ఇతర ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

# భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి
### కరేడు రైతుల పక్షాన అందరూ నిలబడాలి
### ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్
### కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాటానికి వైఎస్‌ఆర్సిపి సంపూర్ణ మద్దతు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 16)

కరేడు గ్రామ ప్రజల్లో నెలకొన్న కల్లోలాన్ని తొలగించే విధంగా భరోసా ఇస్తూ కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యటన కొనసాగినది. కరేడులోని బన్నేరుగుంట ఉపాధిహామి కూలీలను కలిసి భూసేకరణకు వ్యతిరేక పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తున్నది అని ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ భూములు తీసుకోవడం వలన ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేసారు మా పొలం మా చెరువు ఇవ్వమంటూ ఖరాకండిగా చెప్పారని కరేడు బస్టాండ్ సెంటర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వద్ద నుంచి అవసరాలకు మించి అధికంగా భూములు సేకరిస్తున్నారని ఇది వారి భూదోపిడికి రియల్ ఎస్టేట్ దాహానికి నిదర్శనం అని అన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ఇప్పటికే సేకరించిన భూముల్లో నిర్మాణాలు చేయకుండా రైతులను ఇబ్బందులు పాలు చేసి అదనంగా కొన్ని వేల ఎకరాలను సేకరించడానికి ప్రయత్నించటం తెలుగుదేశం పార్టీ నాయకుల దోపిడికి నిలువు అర్థం అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇండోసోల్ ప్రాజెక్టుకు చేవూరు ప్రాంతంలో భూములు కేటాయిస్తే కరేడు ప్రజల మధ్య కల్లోలం లేపాలని ఉద్దేశంతో రెండు పంటలు పండే సారవంతమైన భూములను రియల్ ఎస్టేట్ దాహానికి బలి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తుందని కరేడు రైతులు భూములు నిలబెట్టుకోగలిగితే సారవంతమైన భూములను



పరిశ్రమలకు ఇవ్వకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కందుకూరు ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే ఇండో సోల్ చేవూరు ప్రాంతంలో రైతులకు డబ్బులు చెల్లించి భూములను సేకరించితే అక్కడనుండి ఇండోసులను కరేడు ప్రాంతంలోకి తరలించటానికి ఎంత ముడుపులు ముట్టాయో చంద్రబాబునాయుడు రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములే కావాల్సి ఉంటే సస్యశ్యామలమైన ఖరీదు ప్రాంత భూములే అవసరం లేదని గవర్నమెంట్ భూములు మెట్ట భూములు నిరుపయోగ భూములను ఉపయో గించుకోవచ్చు అని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను ప్రలోభ పెట్టి భూములు కాజేయాలని కుట్ర పన్నిందని ఈ కుట్రం రైతులకు అర్థం చేసే విధంగా వైఎస్ఆర్సిపి ప్రజల్లోచైతన్యం తీసుకువచ్చి బలమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని ఇందులో అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా రైతుల పక్షాన నిలబడాలని అన్నారు. మేము గ్రామాలు సందర్శిస్తున్న సందర్భంలో రామకృష్ణాపురం సంఘంలో ఒక మహిళ ఎంతోఆవేదనతో మేము ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే కొన్నితరాలుగా చస్తూ బతుకుతున్నాం అని పొన్నం రామలక్ష్మమ్మ తెలిపిందని





పెళ్లిచూపులకు పోతే పిల్లోడు పిల్లను మీకు ఇష్టం ఉందా అని అడుగుతారు కనీసం మీరు భూములు ఇల్లు ఇస్తారా లేదా అని మాట మాత్రం కూడా మమ్ములను అడగకుండా ఈ గవర్నమెంటోళ్ళు భూములు నుండి ఇళ్ళ నుండి ఊరు నుండి వెళ్ళగొట్టాలని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు ఎట్టి పరిస్థితుల్లో ఒక సెంటు కూడా ఇవ్వమంటే ఇవ్వము వారే భీడు భూముల్లోకి పోయి చావచ్చు.. అక్కడే వారికి అవసరమైన ఫ్యాక్టరీలో కంపెనీలో కట్టుకుని దొర్లమను అంతేగాని మేము భూమి ఇల్లు వాకిలి వదులుకునే పరిస్థితి లేదు. భూమి ఇవ్వకపోతే మమ్మల్ని కాలుస్తానని అంటున్నారు అయ్యా అంటూ బాధను వ్యక్తపరిచారు అని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు,ఇదేమి బ్రిటిష్ పరిపాలన కాదు మనం పారిపోవాల్సిన అవసరం లేదు నిలబడదామని బుర్రా భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కరేడు గ్రామ అధ్యక్షులు శీతారెడ్డి,జడ్పీటీసీ ప్రతినిధి శ్రీనివాసమూర్తి, వైయస్సార్ పార్టీ నాయకులు, రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల

### ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని
### అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)

సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఒంగోలు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఉలిచి గ్రామ సచివాలయంలో మండల అధికారులు, టిడిపి నాయకులు, ప్రజలతో సమావేశం అయ్యారు. గ్రామానికి సంబంధించి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడినుండి ఇంటింటికి వెళ్లి సుపరిపాలన గురించి ప్రజలకు వివరించారు. చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను కూడా దామచర్ల జనార్ధన్ రావు ప్రజలకు అందజేశారు. అదే సమయంలో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్యం సరిగా లేకపోవడం పట్ల సంబంధిత శానిటేషన్ సెక్రెటరీ పిలిచి ప్రత్యేకంగా పారిశుద్ధ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుధ్యని మెరుగుపరచాలని ఆదేశించారు. అనంతరం బొద్దులూరివారి పాలెంలో ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా అక్కడ సచివాలయంలో అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. తమ ఊరికి బస్సు రావడం లేదని ఒక మహిళ చెప్పడంతో, స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆర్టిసి డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు. ఈ గ్రామానికి ప్రతిరోజు ఆర్టీసీ బస్సు నడపాలని సూచించారు. అనంతరం అక్కడనుండి దేవరంపాడు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా అక్కడ సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడి నుండి గుండాయపాలెం గ్రామానికి చేరుకొని అక్కడి ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలోని రచ్చబండ వద్ద ఎమ్మెల్యే కూర్చొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కొంతమంది మహిళలు తమ బుక్ కీపర్ తమ నుండి డబ్బులు తీసుకొని పరార్ అయిందని, తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ను వేడుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే డిఆర్డిఏ పిడితో మాట్లాడి వారు కట్టిన డబ్బులు రికవరీ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

## భగతసింగ్ నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 16)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు భగతసింగ్ నగర్ 16వ వార్డు అధ్యక్షులు ధనంకుల హరిబాబుయాదవ్ సూపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ వెళ్లి కూటమి సూపరిపాలన కార్యక్రమం గురించి వీవరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం తెలుగుదేశం పార్టీ 16వ వార్డు కో కన్వీనర్ పంట సుబ్బారావు, కొమెర ఏడుకొండలు.ఆచారి శ్రీను, బూత్ కన్వీనర్ పంటావెంకట సుబ్బయ్య, తదితర తెలుగుదేశం పార్టీ కమిటి నాయకులు కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు హిందీ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 16)

కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో పదో తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు అవసరమైన హిందీ స్టడీ మెటీరియల్స్ ను ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు, యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులను ఖర్చుచేసి ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. హిందీ ఉపాద్యాయులు పిచ్చయ్య మాట్లాడుతూ ఇటీవల డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ వారు విడుదల చేసిన బ్లూ ప్రింట్ ఆధారంగా స్టడీ మెటీరియల్స్ రూపొందించి విద్యార్థులకు అందజేశామన్నారు. తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను పోటీ పరీక్షలు వ్రాయడానికి ప్రోత్సహించడం, దానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం మరియు మార్గదర్శకత్వం చేస్తున్నారు. ఈ మెటీరియల్ హిందీ విషయంలో అత్యధిక మార్కులు సాధించడానికి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ మెటీరియల్ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన రాజు, కృష్ణమూర్తి, శివరామ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం ఉద్యమంలో ఒక భాగం

### రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 16)

మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలవడం ఉద్యమ బలోపేతంలో ఒక భాగం అని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని బిజెపి పెద్దలను కూడా త్వరలో కలసి భూములు ఎట్టి పరిస్థితులలో ఇవ్వబోమని చెప్పే కార్యక్రమం ఉన్నదని ప్రజలు ఎవరూ కూడా అపోహలకు గురి కావద్దని ఐక్యమత్యంతో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో అన్ని రాజకీయ పార్టీల సహాయ సహకారాలు ఉద్యమానికి అవసరం కావున ప్రజలందరూ అర్థం చేసుకొని పార్టీలకు అతీతంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవాలని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్ర యాదవ్ సహాయ, సహకారాలు రైతులకు ఎల్లవేళలా ఉండాలని రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతి హామీ నెరవేరుస్తాం

## సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల






(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 16)

ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతి హామీ నెరవేరుస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సురేపల్లి, తుమ్మల చెరువు, చెన్నారెడ్డిపల్లి, నాగేళ్ళముడుపు, తాడివారిపల్లి గ్రామలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పాంప్లెట్లు పంచి భూత్ ఇన్చార్జిలతో మై టి డిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, కిడ్నీ, కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15వేలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా రూ.4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో కులాంతర ప్రేమ వివాహం




(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 16)

కంభం మండలం కందులాపురం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఛేన్న కృష్ణయ్య అనే యువకుడు బెస్తవారపేట కు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన షాలిని అనే యువతితో పరిచయం కాస్త ప్రేమగా మారడంతో మొదట పెద్దల తటస్థ పరిస్థితులలో ఎంఆర్ పిఎస్ నాయకులను ఆశ్రయించగా ఎట్టకేలకు ఇరువురి పెద్దల అంగీకారంతో కందులాపురం గ్రామంలోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రార్థనా మందిరంలో పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కోకన్వీనర్ పానుగంటి షాలెం రాజ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న కుల వ్యవస్థలో మార్పు రావాలంటే కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న మూడు లక్షల రూపాయల ప్రోత్సాహాన్నిప్రభుత్వం అందించి ముందుకు నడిపించాలని విజ్ఞప్తి చేస్తూ నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నేదరపల్లి జయరాజ్ బీసీ సంఘ నాయకులు వేముల రాజు భరణి భాస్కర్ రవి ఖాసీం వధూవరుల పెద్దలు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు

## చెన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి ఏపీ రజక వృత్తిదారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 16)

కనిగిరి మండలం ది ర్యవంచ గ్రామానికి చెందిన 45 సంవత్సరాల పేద రజక కుటుంబం. 9 నెలల కాలం నుంచి రెండు కాళ్లు, రెండు చేతులు చచ్చుపోడిపోయి మంచానికి పరిమితం అయ్యాడు. బుధ వారం ప్రకాశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య జిల్లా కమిటీ నెంబరు బాల చెన్నయ్య ఆయన స్వగ్రామానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగినది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకి వివాహం చేశారు కానీ రెండవ కుమార్తె స్రవంతి పదవ తరగతి చదువుకొని తండ్రి సహాయకంగా ఉండి కాలేజీ మానడం జరిగినది. కుమారుడు చరణ్ 9 వ తరగతి అదే గ్రామంలో జడ్పీ స్కూల్ చదువుతున్నారు. ప్రస్తుతం చెన్నయ్య కు పింఛన్ కూడా మంజూరు కాలేదు. సెంటు పొలం కూడా లేదు. తల్లి రమణమ్మ ఫిట్స్ తో అనా రోగ్యంతో ఉంది. ఏది ఏమైనా చెన్నయ్య ఆరోగ్యం బాగుపడాలంటే అన్ని విధాలుగా ఆదుకోవటానికి ప్రభుత్వ పరంగా, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు, అధికారులు స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి ,వారి పిల్లల చదువుల కొరకు సహక రిస్తారని జిల్లా కార్యదర్శి రాయల మాల కొండయ్య , జిల్లా సంఘం నాయ కులును సుముబాల చెన్నయ్య కోరటం జరిగింది. వారి కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ 9603212279. ది ప్రకాశం డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అకౌంట్ నెంబర్ 706003761159, ఐఎఫ్ఎస్ఈ కోడ్, ఏపీ బీఎల్ 0008011.

# కరేడు చిన్న పల్లెపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 16)

మండలంలోని కరేడు - 2 రైతు సేవా కేంద్రాల పరిధిలోని చిన్న పల్లె పాలెం నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నందు ఖరీఫ్ 2025 పంట సీజన్కు గాను ఈ పంట నమోదు చేయడం ప్రారంభించారని, కావున మండలంలోని రైతులందరూ తమ గ్రామంలోని రైతుసేవ కేంద్రాలను వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము ఏ పంటను సాగు చేస్తే ఆ పంటను ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాల్సిందిగా సూచించారు, పొలాలను కౌలు సాగు చేసే రైతులందరూ కౌలు రైతు హక్కు పత్రాలను తీసుకోవాలని తద్వారా సాధారణ రైతుల లాగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం వారు అందించేటువంటి అన్ని పథకాలకు అర్హత పొందుతారని తెలియజేశారు, రైతులందరూ ఈ ఖరీఫ్ సీజన్కు సాగు చేసేటువంటి ప్రతి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు, తద్వారా తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం, వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం, ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయములో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకము లో చేరడానికి అర్హులు అని తెలియజేశారు, క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలనుకున్న రైతులు తమ వాటాగా వరి పంటకు 840 మరియు వేరుశనగ పంటకు 280 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తద్వారా వారికి వరికి 42,000 మరియు వేరుశనగకు 28,000 రూపాయల ప్రీమియం కవరేజ్ లభిస్తుందని తెలియజేశారు, క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవడం కోసం రైతులు తమ రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బందినీ సంప్రదించాలని తెలియజేశారు. మండల ఉద్యాన అధికారు వి విశాల్ గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మరియు వెదురు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు, రైతులు తమ పొలాల్లో పండిన పంటను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌసులు మరియు ఫార్మ్ పాండ్స్ వంటి పథకాలకు కూడా బడ్జెట్ కేటాయింపు చేశారని ఆసక్తి గల రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించగలరని తెలియజేశారు. ఉద్యాన శాఖ నుంచి డ్రిప్పు మరియు పింక్ కలర్ లను 90% సబ్సిడీలో ఇస్తున్నారని తెలియజేశారు, అలాగే ఉద్యాన శాఖలోని వివిధ రకాల పథకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కరేడు 2 గ్రామ వ్యవసాయ సహాయకులు మానస ప్రియదర్శిని , వ్యవసాయ మార్కెటింగ్ గోడౌన్ ఇంచార్జ్ షేక్ మొహమ్మద్ బాషా, గ్రామంలోని రైతులు మరియు నాయకులు పాల్గొన్నారు.






## భూ సేకరణకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రచారం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 16)

మండలంలోని కరేడు, రామాయపట్నంలలో రాష్ట్ర ప్రభుత్వం ఇండో సోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారి సౌర పలకల పరిశ్రమ కోసం భూసేకరణ ప్రకటనలు ఇచ్చిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం రోజున కరేడు, కొత్తపల్లి పాలెం, టెంకాయ చెట్ల పాలెం, అలగాయపాలెం, పల్లెపాలెం, బట్టి సోమయ్య పాలెం, మర్రిచెట్టు సంఘం, కత్తి కోటయ్య సంఘం, ఆకు చెట్ల సంఘం, బాలకోటయ్య సంఘం, ఆ గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ భూసేకరణను వ్యతిరేకిస్తున్న గ్రామస్తులకు సంఘీభావంగా మానవ హక్కుల వేదిక హెచ్.ఆర్.ఎఫ్ రాష్ట్ర చేనేత జన సమాఖ్య కార్యకర్తలు గరేడు పంచాయతీలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సౌర పలకల పరిశ్రమ కోసం ఇంత భూమి అవసరం అని దానిలో పదవ వంతు భూమిలో ఇది పెట్టుకోవచ్చు అని వారు తెలిపారు. ఒక ప్రైవేటు సంస్థ కోసం ప్రజల ఆమోదాన్ని కాదని ప్రభుత్వం భూసేకరణ చేయడాన్ని వారు వ్యతిరేకించారు. కరపత్రాలు పంచుతూ గ్రామస్తులతో సమావేశం అవుతూ ఇండో సోల్ సంస్థకి ఇటువంటి క్లిష్టమైన పరిశ్రమ స్థాపించే టెక్నాలజీ కానీ అనుభవం కానీ లేదని తెలిపారు. తమ జీవనాధారమైన వందు పంటలు పండే వ్యవసాయ భూమి ని ప్రైవేటు సంస్థ కోసం సేకరించడాన్ని గ్రామస్తులు తప్పుపట్టారు. ఈ ప్రాజెక్టుని ప్రభుత్వం ప్రజల సమ్మతి సామాజిక ప్రభావా అంచనాల నుంచి మినహాయించడానికి వారు ఖండించారు. అటువంటి మినహాయింపు కేవలం ప్రజల శ్రేయస్సు చేయాలి ఇక్కడ ఒక ప్రైవేటు సంస్థ లాభాలు ప్రజల నష్టాలు తప్ప ప్రజా శ్రేయస్సు ఏముందని వారు ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వం ఈ సంస్థకు సుమారు 45 వేల కోట్ల సబ్సిడీలు ఎందుకు అందించాలని అనే ప్రశ్న లేవనెత్తారు. ఈ మొత్తం కూడా ప్రాజెక్టు వ్యయంలో దాదాపు 60 శాతం భూములు ప్రజలవి సముద్రం ప్రజలది, ఈ సబ్సిడీ డబ్బులు ప్రజలవి, లాభాలు మాత్రం ప్రైవేటు సంస్థవి. ఇది ఏ మాత్రం ప్రజాస్వామ్యం ఆ మాత్రం న్యాయం ఏమాత్రం ప్రజా శ్రేయస్సు అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుని తక్షిణమే రద్దుచేసి భూసేకరణ ప్రకటనలను వెనక్కి తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. రాజేష్, రాష్ట్ర కార్యదర్శి జి. రోహిత్, రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు ఎం మోహన్‌రావు, మల్లికార్జున తదిరతులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సెల్ జిల్లా కో కన్వీనర్‌గా పునుగోటి శ్రీనివాసాచారి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘంకు అనుబంధ సంఘమైన సోషల్ మీడియా సెల్ జిల్లా కో కన్వీనర్‌గా కొనకనమెట్ల మండలం సిద్ధవరం గ్రామానికి చెందిన పునుగోటి శ్రీనివాసాచారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నేటి నుండి విశ్వబ్రాహ్మణ సంఘం సంక్షేమం కోసం మీ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం కోసం కృషి చేయాలని ఆదేశిస్తున్నామన్నారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుతారం కోటి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరుపున కుందుర్తి సీతారామాంజనేయులు ప్రధాన కార్యదర్శి, ఈదుమూడి రవి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్, దొడ్డోజు విశ్వనాధాచారి వర్కింగ్ ప్రెసిడెంట్, రాచర్ల రాజశేఖర్ జిల్లాకోశాధికారి, ఫణిదపు సుధాకర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, రాచర్ల రాజశేఖర్ జిల్లా కోశాధికారి, ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు పేరు నిమ్మల సూర్యం, జిల్లా గౌరవ అధ్యక్షులు రాజశేఖర్ రాచర్ల బాల బ్రహ్మచారి జిల్లా కార్యదర్శి, గుత్తికొండ కళ్యాణం జిల్లా ఉపాధ్యక్షుడు, ఉప్పులూరి రంగస్వామి సహకార దర్శులు గుత్తికొండ రాంబ్రహ్మం, నిమ్మల లక్ష్మీనారాయణ, గుంటూరు వసంతం, గుంటూరు చంద్ర, మాలపాటి జ్ఞాన బ్రహ్మం, పూసపాటి బ్రహ్మం, కొనకనమిట్ల నాయకులు హరివరపు చిన్న బ్రహ్మయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన బూచేపల్లి కుటుంబం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై: 16)

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బుధవారం తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల టిడిపి నాయకుల దాడిలో గాయపడ్డ కృష్ణ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హారికని పరామర్శించి వారికి అండగా ఉంటామన్నారు. అన్ని జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మెన్‌లతో కలిసి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఒక బీసీ మహిళ మీటింగ్‌కు వెళు_ంటే దాడులు చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. అనంతరం అన్ని జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మెన్‌లతో కలిసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని కలిసి పార్టీ పరంగా హారికకు అండగా చేస్తున్న కార్యక్రమాల విషయం చర్చించారు.

## పాస్టర్ల సంఘం అధ్యక్షుడిగా జాన్ దర్శి నియోజకవర్గం పాస్టర్ల సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

### సంఘానికి రూ.50 వేలు ఆర్థిక సాయం





(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 16)

దర్శి నియోజకవర్గం పాస్టర్ల సంఘం అధ్యక్షులుగా జి జాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం దర్శిలో జరిగిన నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మాట్లాడుతూ సమాజంలో పాస్టర్లు కి గౌరవ ప్రదమైన స్థానం ఉందన్నారు. అలాంటి మనం ఉన్నంతంగా ఉంటూ తోటి వారికి తమకి చేతనైన సాయం చేయాలన్నారు. తమ వంతు సాయంగా సంఘానికి 50 వేల నగదు అందజేశారు. నియోజకవర్గం లో ఎక్కడ ప్రార్థనా కూడికలు జరిగిన ఉచితంగా టెంట్ ఏర్పాటు చేస్తానన్నారు. పాస్టర్లుకి ఎపుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వారికి అండగా ఉంటానన్నారు. మనందరం ఐక్యంగా మన సమస్యల పరిష్కారంకి కలిసి పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి రీజియన్ అధ్యక్షులుగా గొంగటి జాన్, వైస్ ప్రెసిడెంట్ దారా నాగేశ్వరరావు, దొనకొండ సెక్రెటరీ మేకా లూకా బాబు, జాయింట్ సెక్రెటరీ, కురిచేడు మండలం వారు ట్రెజరర్ గంధం ఏసుదాస్ ముండ్లమూరు రికార్డింగ్ సెక్రెటరీ, గొల్లపాటి థామస్ తాళ్లూరు గౌరవ అధ్యక్షులు, గుంటూరు కృపానందం, తాళ్లూరు ముఖ్య సలహాదారులు తాతపూడి ఇమ్మానియేల్, ముండ్లమూరు కావూరి భూషణ్‌రావు, దర్శి కొలకలూరి పౌల్ తల్లూరు వర్కింగ్ ప్రెసిడెంట్, నగరికంటి ఏసన్న, దర్శి కార్యవర్గ సభ్యులు మల్లెల జాషువా, దర్శి గుడిమెట్ల నిమ్మేష్, కురిచేడు మురికిపూడి నాసరయ్య, దొనకొండ గర్నెపూడి దావీద్, తాళ్లూరు ఏల్చూరి ఏలియా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆగస్టు 12, 13 తేదీలలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం

## జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయాలి
## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 16)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 17వ మహాసభలు ఆగస్టు 12,13వ తేదీలలో కనిగిరిలో జరుగుతున్నాయని, ప్రజలు అన్ని విధాలా సహకరించి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వూసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన మహాసభల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య తన స్వగ్రామమైన అలగానిపాడులో 1934లో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారని తెలిపారు. నేడు అది దేశవ్యాప్త సంఘంగా రూపొందిందని అన్నారు. కనిగిరి ప్రాంతంలో గుజ్జుల ఎలమందారెడ్డి, సూరా పాపిరెడ్డి, జిల్లా తూర్పు ప్రాంతంలో తవణం చెంచయ్య లాంటి ఎందరో పోరాట యోధులు ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపారని తెలిపారు. భూమికోసం, భుక్తి కోసం కష్టజీవుల విముక్తి కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక సమరశీల పోరాటాలు జరిగాయనీ, దాని ఫలితంగానే కష్టజీవులకు కొన్ని హక్కులు చట్టాలు సాధించబడ్డాయని తెలిపారు. కనీస వేతన చట్టం, భూ సంస్కరణల చట్టం, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఉపాధి హామీ లాంటి అనేక చట్టాలు పోరాటాల ద్వారానే సాధించుకోబడ్డాయని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల ద్వారా వందలాది ఎకరాలు పేదలకు భూములు సాధించబడ్డాయని తెలిపారు.



పాలకుల విధానాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకు పోయిందని, ఒక వైపు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మరోవైపు కనీస వేతనాలు, విద్య, వైద్యం లాంటి అవసరాలు తీరక గ్రామీణ పేదలు పట్టణాలకు వలస బాట పట్టారని అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, చట్టాలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి స్థితిలో గ్రామీణ పేదల చైతన్యాన్ని పెంచి, ప్రజా ఉద్యమాలను పెంపొందించేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయని, ఈ సభల జయప్రదానికి ప్రజలు అన్ని విధాల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. కొండారెడ్డి మాట్లాడుతూ కార్మిక కర్షక ఐక్యతతోనే అసమానతలు లేని సమానత్వ వ్యవస్థ సాధ్యమవుతుందని అన్నారు. వామపక్ష ఉద్యమాల చరిత్ర గలిగిన కనిగిరి ప్రాంతంలో ఇటువంటి మహాసభలు జరగడం సంతోషదాయకమని అన్నారు. కనిగిరి ప్రాంతం పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిత్యం కరువుకు గురవుతున్నదని, ప్రాజెక్టులు పరిశ్రమల నిర్మాణం జరగక వలసలకు నేలవగా మారిందని అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వాటి నుండి బయట పడేందుకు కార్మిక కర్షక ప్రజాసంఘాలు పాలకులపై నిర్వహించిన ఉద్యమాలు ప్రజలకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తాయని అన్నారు. ఇలాంటి మహాసభలకు ప్రజలు సహకరించే సాంప్రదాయం ఉందని, మహాసభల విజయవంతానికి అన్ని విధాలా సహకరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి.కేశవరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయళ్ళ మాలకొండయ్య, ప్రజాసంఘాల నాయకులు వి మాల కొండారెడ్డి, యు రాజ్యలక్ష్మి, కె ప్రసన్న, కే మాల్యాద్రి, మహేష్, పాండు, కె యోబు, వై వీరనారాయణ, జి శ్రీనివాసరెడ్డి, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడే చస్తూ బతుకుతున్నాం..! రామకృష్ణాపురం సంఘంలో ఒక మహిళ ఆవేదన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 16)



ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే కొన్నితరాలుగా చస్తూ బతుకుతున్నాం... పొన్నం రామలక్ష్మమ్మ ఆవేదన. పెళ్లిచూపులకు పోతే పిల్లోడు పిల్లను మీకు ఇష్టం ఉందా అని అడుగుతారు.. కనీసం మీరు భూములు ఇల్లు ఇస్తారా లేదని మాట మాత్రం కూడా అడగకుండా ఈ గవర్నమెంటోళ్ళు మమ్మల్ని భూములు నుండి ఇళ్ళ నుండి ఊరు నుండి వెళ్ళగొట్టాలని దుర్మార్గంగా ప్రవర్తించారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక సెంటు కూడా ఇవ్వమంటే ఇవ్వము .వారే వీడు భూముల్లోకి పోయి చావచ్చు.. అక్కడే వారికి అవసరమైన ఫ్యాక్టరీలో కంపెనీలో కట్టుకుని దొర్లమను. అంతేగాని మేము భూమి ఇల్లు వాకిలి వదులుకునే పరిస్థితి లేదు. భూమి ఇవ్వకపోతే మమ్మల్ని కాలుస్తానని అంటున్నారు అయ్యా అంటూ మాజీ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమి బ్రిటిష్ పరిపాలన. కాదు మనం పారిపోవాల్సిన అవసరం లేదు . నిలబడదామని బుర్రా భరోసా ఇచ్చారు.





## సైబర్ మోసాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన ఎస్ఐ చౌడయ్య



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 16)

మండల విద్యాశాఖాధికారి పి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సులో శ్రీ ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలను లైంగిక నేరాలనుండి తప్పించటానికి, కాపాడటానికి ఫోక్సో చట్టము ఉంది దీనిపై అందరూ అవగాహన కలిగివుండాలనీ , మన పాఠశాలలో విద్యార్థులు- తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలనీ తెలిపారు. అలాగే నేటి కాలంలో కంప్యూటర్ ఆధునిక సాంకేతికతో ప్రతీ ఒక్కరూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతూన్నారనీ వాటిపై జాగరూకత వుండాలనీ సూచించారు. ఇక మరీ ముఖ్యంగా బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించి వివిధ లింకులు పంపి మన ద్వారా పాస్ వర్డ్ తెల్సుకుని మన డబ్బులు మొత్తం పోవటం చూస్తుంటామనీ ఇలాంటి వాటిపై ఉపాధ్యాయులు గి మీరూ జాగరూకతతో వుండాలనీ సమాజాన్ని మేల్కొల్పావనీ పిలుపునిచ్చారు. ముఖ్య అతిధి యస్పై చోడయ్య మాట్లాడుతూ ఫోక్సో చట్టం , సైబర్ మోసాలపై అవగాహన తో వుంటే సమస్యలు దరిచేరవన్నారు. ఫోక్సో చట్టం లైంగిక నేరాలనుండి పిల్లలను రక్షించటానికి ఒక ప్రత్యేక చట్టమనీ లైంగిక వేధింపులు , అశ్లీల చిత్రాల నుంచి వారినీ రక్షించటానికి , ప్రత్యేక కోర్టులున్నాయనీ ఈచట్టం అమలుకు మహిళా శిశు సంరక్షణ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందనీ బాలల శ్రేయస్సే ప్రధానంగా పనిచేస్తుందనీ , ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం యివ్వాలనీ తెలియచేశారు. పిల్లల భౌతిక, శారీరక , మానసిక దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ ఫోక్సో చట్టం క్రింద శిక్షించటం జరుగుతుందనీ , పిల్లల తో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరగాళ్లు అంటే ఎవరో కాదు ఎక్కడో వుండరనీ , కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం వుండే ఎవరైనా నేటి కాలంలో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారనీ , ఏ ప్రభుత్వ కార్యాలయాలవారు కూడా మిమ్మలను ఓటీపీ లు అడుగరరనీ అవగాహనే వీటికి శ్రీరామరక్ష అనీ , జాగరూకతే మిమ్మలను కాపాడుతుందనీ , మీరు మీ పిల్లల చేతికి ఈ ఫోన్ లు యివ్వటం వలన వారు వివిధ రకాల లింక్ ల పై టచ్ చేయటం వల్ల మీకు తెలీకుండా మీ డబ్బులు ఖాళీలయితయనీ గుర్తించాలన్నారు. మరోముఖ్య అతిధి యస్ బి ఐ మేనేజర్ నాగేంద్ర మాట్లాడుతూ నేటి కాలంలో ఆధునిక సాంకేతికత ద్వారా వివిధ రకాల లింక్ లు ఫోన్ లకు పంపించి సంబంధించిన ఓటిపీ ద్వారా వ్యక్తుల ఖాతాల నుండి డబ్బులు కొట్టేస్తున్నారనీ , బ్యాంకుల వారు ఎటువంటి ఓటీపీ సమాచారం అడగరనీ , ఎన్ని సార్లు సెల్ ఫోన్ లకు మెసేజ్ లు పంపి సమాచారం తెలియచేసినా మోసగాళ్ల ఉచ్చులో పడుతున్నారనీ వాటిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లలకు ఫోన్ లివ్వకుంటే సగం మోసాలు అరికట్టవచ్చన్నారు. యంఇఓ2 మల్లూ నాయక్ మాట్లాడుతూ మనం తెల్సుకోవటం మనకు అవసరమని, తల్లిదండ్రులను మేల్కొలపటం మనబాధ్యతనీ గుర్తించాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇటువంటి సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై వుందని, లైంగిక వేధింపులకు పాల్పడిన ఎవరైనా శిక్షార్హులేని తెలియచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యంఇఓలు ఆంజనేయులు, మల్లూ నాయక్, ఎస్ఐ చౌడయ్య, బ్యాంకు మేనేజర్, ప్రధానోపాధ్యాయులు, సీఆర్ యంటీలు పాల్గొన్నారు.

## కరేడు రైతుల పోరాటానికి సంఘీభావంగా వివిధ సంఘాల నాయకుల పర్యటన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 16)

కరేడు గ్రామంలో రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు,దళిత,గిరిజనులు, గ్రామ ప్రజలు చేస్తున్న ప్రజా ఉద్యమం చారిత్రాత్మకమని, స్ఫూర్తిదా యకమని నెల్లూరు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం వి రమణయ్య పేర్కొన్నారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కరేడులోని పల్లె, పట్టపు, గిరిజన కాలనీలలో వారు పర్యటించారు. పచ్చని పంట పొలాలను, నర్సరీలను, వేరుశనగను, చామదుంపలను, ఆకుకూర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంవి రమణయ్య మాట్లాడుతూ కరేడు గ్రామం ఎంతో వైవిధ్య భరితంగా ఉందని, ఇలాంటి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూ సేకరణ చేయటం దారుణమని అన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అనేక బీడు భూములు పడావుగా ఉంటే అక్కడ పెట్టాల్సిన సోలార్ ప్లాంట్ ను ఏకపక్షంగా, నియంతృత్వంగా, హడావిడిగా కరేడులో నెలకొల్పాలని భూసేకరణకు జీవో ఇవ్వటం, దళిత గిరిజన కాలనీలను ఖాళీ చేయించాలనుకోవటం, రైతులకు హడావుడిగా నోటీసులు ఇవ్వడం వంటి ప్రభుత్వ చర్యలు కరేడు ప్రజలకు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు. అందుకే జాతీయ రహదారి దిగ్బంధనం చేసి ఉద్యమించారని అన్నారు. ప్రస్తుతం ఈ ఉద్యమాన్ని నీరుగార్చడం కోసం, ప్రజల మధ్య చీలిక తేవడం కోసం పాలకవర్గాలు, దళారులు ప్రయత్నిస్తున్నారని దాంట్లో ప్రజలు ఎవరు తలదూర్చి రాదని కోరారు. మీరు చేస్తున్న ఉద్యమానికి కవులు కళాకారులుగా, డాక్టర్లుగా మా మద్దతు మీకు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించారు. మీ ఉద్యమాన్ని డాక్యుమెంటరీగా చేసి ప్రజలలో ప్రచారం చేసి మీకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ పర్యటనలో సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్, ప్రజాకవి గోపీనాథ్, ప్రజా కళాకారులు రవికుమార్, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ రమణీ తదితరులు పర్యటనలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ పర్యటన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం కందుల వసంతలక్ష్మి










**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)**
విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి అన్నారు. బుధవారం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో స్థానిక మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు విద్యార్థుల ఆత్మీయ సభ నిర్వహించారు. తొలుత కందుల వసంత లక్ష్మి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు, పలువురు ఆర్యవైశ్యులు ఆమెకు ఘన సత్కారం నిర్వహించారు. అనంతరం గునుపూడి భాస్కర్ నివాసం నుంచి మాంటిస్సోరి స్కూల్ వరకు రోడ్డుకు ఇరు వైపులా విద్యార్థులు నిలబడి ఆమెకు పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించేందుకు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుంది అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు వసతి కల్పిస్తున్న టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర చరిత్ర లో ఒక మైలురాయిని అధిగమిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ పిల్లలకి తల్లికి వందనం నగదు పూర్తిగా జమ అయినట్లు తెలిపి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, దోర్నాల అంజిరెడ్డి, శివాలయం కమిటీ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ యు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గునుపూడి మాధవి, గొంట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.















## హింసను రెచ్చగొడుతున్న వైసీపీ గుర్తింపును ఈసీ రద్దు చేయాలి

### ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తిగా మారిన వైసీపీకి ప్రజల తిరస్కారం తప్పదు

### వినుకొండలో సుపరిపాలన కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 16)**
సమాజంలో హింసను రెచ్చగొడుతున్న వైసీపీ గుర్తింపును ఎన్నికల సంఘం తక్షణ రద్దు చేయాలని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తిగా మారిన ఆ పార్టీకి ఎప్పటికైనా ప్రజల తిరస్కారం తప్పదన్న ఆయన ఇంతలోనే ఈసీ చర్యలు తీసుకోవాలన్నారు. వినుకొండ పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్‌లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన తరఫున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా, శాంతియుత వాతావరణాన్ని భగ్నం చేసే చర్యలు వైకాపా చేస్తున్న తీరును ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి, ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి, అని డిమాండ్ చేశారు. వారు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలానే హింసాప్రవృత్తిని ప్రదర్శించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను టార్గెట్ చేసి ప్రాణాలు తీశారని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాల కన్నా గుట్కా, డ్రగ్స్ అలవాటు చేయడమే జగన్ పాలనలో ప్రధానంగా మారిందని, కళాశాలల్లో గంజాయి అమ్మడమే కాక, రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం విషం చిమ్మి ంది ఇంకా ఎవరు మరిచిపోలేదని ధ్వజమెత్తారు. అప్పట్లో జగన్ నిర్వాకానికి 35 లక్షల మందికి పైగా ఆసుపత్రుల పాలవ్వగా, 30 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఇదే సందర్భంగా ఏడాదిలో కూటమి ప్రభుత్వ సాధించిన విజయాలనూ వివరించారు జీవీ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నామని, తొలినెలలోనే పింఛన్లు పెంచామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద ప్రతి బిడ్డకు ఆర్థిక సాయం రూపంలో ఫలితాలు ప్రజల ముందే ఉన్నాయన్నారు. జగన్ హయాంలో పరిశ్రమలు పారిపోతే కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోనే రూ.9.3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయన్నారు. వీటి ఫలితంగా 8.5 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయని, అది భరించలేకనే జగన్ కడుపుమంటతో రగిలిపోతున్నారని ఎద్దేవా చేశారు. శాంతి, అభివృద్ధికి అడ్డుపడే అలాంటి పార్టీలకు దేశంలో స్థానం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మధ్యవర్తిత్వం దేశం కోసం

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 16)**
జాతీయ న్యాయ సేవాదికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, ఉమ్మడి గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు "మధ్యవర్తిత్వం – దేశం కోసం" అను 90 రోజులు కార్యక్రమంలో భాగంగా మధ్యవర్తిత్వం ద్వారా కేసులు, వివాదాలను పరిష్కరించుకునే మార్గాలను వివరిస్తూ వినుకొండ మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం మహతి న్యాయవాదులతో కలిసి వినుకొండ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట వాక్ నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి మహతి వినుకొండ కోర్టు నందు మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఈ రోజు నుండి 30 సెప్టెంబర్ 2025 వరకు మధ్యవర్తిత్వం ద్వారా వినుకొండ కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు అన్నింటిని కక్షిదారులు రాజీ చేసుకుని పరిష్కరించుకోవలసినదిగా కోరారు.రాజి మార్గమే రాజా మార్గం అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వినుకొండ బార్ అసోసియేషన్ సెక్రెటరీ పి గౌస్ మొహిద్దిన్ ఖాన్,వైస్ ప్రెసిడెంట్ పీ వీ రమణరెడ్డి, కోశాధికారి వి శివ శంకర్ బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మరియు వినుకొండ మండల తహసీల్దార్ సురేష్ నాయక్, పట్టణ ఎస్ఐ సత్యనారాయణ, కోర్టు పోలీసు సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ లు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పువ్వాడ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)**
ప్రధాని మోదీ 11 సంవత్సరాల సుపరిపాలనను ప్రజలకు తెలియజేస్తూ సుదనగుంట పంచాయతీ రామాపురం గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పువ్వాడ నారాయణ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతుల కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పలు పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అర్హత కల రైతులకు ప్రతి సంవత్సరం రూ.6000 నేరుగా ఖాతాల్లో జమ అవుతుంది. సాయిలు తగ్గించేందుకు ఎలక్ట్రిక్ పనులకు సౌర శక్తి ఆధారిత పథకం ప్రారంభించారు. పంటల నష్టం నుండి రక్షణ కోసం ఫసల్ భీమా యోజన అమలు చేశారు. అంతేకాదు, మట్టి ఆరోగ్య పత్రిక ద్వారా పంటల ఉత్పాదకత పెంచే మార్గదర్శకాలను అందిస్తున్నారు. ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని కిసాన్ మోర్చా నాయకులు పువ్వాడ నారాయణ వివరించారు.

## మధ్యవర్తిత్వం అనేది సరళమైన, వేగవంతమైన విధానం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)**
మధ్యవర్తిత్వం అనేది సరళమైన , వేగవంతమైన విధానమని ఈ విధానం ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటే ఇరువర్గాలకు సంతృప్తికరమైన ఫలితాన్ని ఇస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. బుధవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం నుండి సివిఎన్ రీడింగ్ రూమ్ వరకు నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తి ప్రసంగించారు. న్యాయస్థానాలలో చెల్లించిన కోర్టు ఫీజును మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరిం చుకోవడం వలన తిరిగి పొందవచ్చన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డు భాస్కరరావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి న్యాయవాదులు పూర్తిగా సహకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం మీద శిక్షణ పొందిన న్యాయవాదులైన అయినా బత్తిన సుబ్బారావు, సిరిగిరి సరళ, దేవ కుమారి, అదనపు ప్రభుత్వం న్యాయవాది బోడపాటి వెంకట శివరామకృష్ణ ప్రసాద్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గొల్లకారం రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 16)**
మండలంలోని సీతారాంపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో బుధవారం నాడు జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. రవి కుమార్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మినుము, అలసంద పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఉద్యానాధికారి విష్ణుప్రియ ఉద్యాన శాఖ లోని పథకాలు, నిమ్మ, కూరగాయ పంటలలో చీడ పీడల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వరి, కంది, మినుము, సజ్జ పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల కరపత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. ఇ. ఒ గోపిక్రిష్ణ, వి. ఎఎ భరత్, రైతులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బెట్టింగ్ పై విద్యార్థులకు అవగాహన

- మాదకద్రవ్యాలకు బానిసలైతే బ్రతుకు బుగ్గిపాలే - డ్రగ్స్ కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్
గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు
-సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండి - మీ విలువైన ధనాన్ని కాపాడుకోండి
-అత్యాశలకు పోయి సైబర్ నేరాలలో బాధితులు అవ్వద్దు - జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు, శిక్షలు, అలాగే సైబర్ నేరాలు, బెట్టింగ్ అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సమాజంలో యువత చాలా ముఖ్యమని, యువత మంచి నడవడితో ఉంటే సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి వారి ధనాన్ని కాజేస్తున్నారన్నారు. ప్రజల అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ ల ద్వారా జరిగే మోసాల గురించి, ఓటిపి, ఎస్ఎంఎస్, డిజిటల్ అరెస్ట్, ప్రభుత్వ స్కీం ద్వారా, వివిధ ఆన్లైన్ లింకుల వలన జరిగే నేరాలు గురించి, ఫోన్లు చేసి లింకులు పంపించి క్లిక్ చేయమనే మోసాలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్ మోసాల గురించి అప్డేట్ చేస్తామని చేసే మోసాల గురించి, జాబులు ఇప్పిస్తాం అని నమ్మించి మోసం చేసే వారి గురించి, ఇతర స్కామ్ ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎక్కువగా చదువుకున్న వాళ్ళే మోసపోతున్నారన్నారు. మన యొక్క సమాచారం తెలుసుకొని ఎక్కడైతే భయపడుతున్నామో చేసుకొని మనల్ని భయపెట్టడం జరుగుతుందని, మన ఫోన్ లో ఉన్న డేటా ఫోటోలు మరియు ఇతర సమాచారం తీసుకోని బెదిరించి డబ్బులు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు, ఎవరైనా సైబర్ నేరాల వల్ల నగదు పోగొట్టుకున్నప్పుడు భయబ్రాంతులకి లోనవకుండా తక్కువసమయంలో"గోల్డెన్ అవర్" విషయాన్నీ వెంటనే 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని, డబ్బులను ఎవరూ ఊరకనే ఇవ్వరన్న విషయాన్ని గుర్తించుకోవాలని, అత్యాశలకు వెళ్ళి మోసపోకూడదని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు, నియమాలు పాటించాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు పిర్యాదు చెయ్యాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించి, వారిని ఈ దుష్ప్రవర్తన గురించి జిల్లా ఎస్పీ వివరించారు. బెట్టింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని, ఇది ఒకసారి అలవాటు పడితే విద్యలో మనసు నిలవదు, కుటుంబానికి భారమవుతుంది. ఆర్థికంగా, మానసికంగా నష్టపోతారని, విద్యార్థులకు ఉన్న సమయం విలువైనదని, దాన్ని సరైన దిశలో వినియోగించుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలకు ఎదగాలన్నారు. గంజాయి మరియు మాదకద్రవ్యాలు వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఒక్క సారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుండి బయట పడడం అంత సులువు కాదన్నారు. కొందరు డ్రగ్స్ బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్‌లో పేరు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలన్నారు. ఎప్పుడు మంచి వాతావరణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే పోలీస్ శాఖ నుండి సహాయం చేస్తామని, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడుట చట్ట రీత్యా నేరమని, డ్రగ్స్ సేవించినా, విక్రయించిన, రవణా చేసినా కఠిన శిక్షలు వేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు గంజాయిని అరికట్టుటకు ఐజి నేతృత్వంలో ప్రతి జిల్లా లో ఈగిల్ అనే విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 42 కేసులను నమోదు చేసి 250 మందిని గుర్తించి అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. కళాశాలల్లో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు సుధాకర్, నాగరాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్, హాజరత్తయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ నిర్మలా మణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా హర్ష ప్రీతం దేవ్, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల పై పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులు

చికిత్స పొందుతూ భార్య మంగమ్మ మృతి
తమ్ముడు కొడుకు యలమంద
కిరాతకానికి పాల్పడ్డాడని బాధితుడు ఆరోపణ
సంఘటన ప్రాంతాన్ని సందర్శించి విచారిస్తున్న జిల్లా ఎస్పీ, డిఎస్పీ





(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జులై 16)

పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, అయినవోలు గ్రామంలో కిరాతకమైన సంఘటన బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. నిద్రలో ఉన్న భార్యాభర్తల పై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించిన దారుణమైన సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన నేలబోయిన పెద్ద శ్రీను, భార్య మంగమ్మ లు నూతన గృహం నిర్మాణం చేసుకుంటూ ఎదురుగా ఉన్న స్థలంలో కొష్టం ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఇంటి వద్ద ఆరుబయట మంచంపై నిద్రిస్తుండగా భార్యాభర్తల పై పెట్రోల్ పోసి నిప్పు అంటించినట్లు బాధితుడు పెద్ద శ్రీను పోలీసులకు తెలిపారు. ఈ ఘటనలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడగా స్థానికుల సహాయంతో వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరుకు తరలించగా జిజిహెచ్ లో చికిత్స పొందుతూ భార్య మంగమ్మ(45) మృతి చెందారు. తీవ్రంగా గాయాల పాలైన పెద్ద శ్రీను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇంటి నిర్మాణం విషయంలో ఇటీవల తన భార్య మంగమ్మకు, మరదలు చిన్నమ్మాయిల మధ్య వివాదం జరిగి మాట మాట పెరిగిందన్నారు. ఈ క్రమంలో మాపై పెట్రోల్ పోసి తగలబెట్టారని, మరదలు చిన్నమ్మాయి, ఆమె కొడుకు యల మంద దే కారణమని ఆరోపిస్తూ పోలీసులకు బాధితుడు పెద్ద శ్రీను ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, డీఎస్పీ నాగేశ్వరరావు సంఘటన ప్రాంతానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడి వైద్యశాల చికిత్స పొందుతున్న బాధితుడు పెద్ద శ్రీను కుమారుడు బ్రహ్మయను విచారించారు. భార్యాభర్తల పై పెట్రోల్ పోసి తగలబెట్టి మంగమ్మ మరణానికి కారణమైన ఘటనపై అయినవోలు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు

భారీగా హాజరైన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు
కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 16)

ప్రముఖ పారిశ్రామికవేత్త కమ్మవారి సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ జన్మదిన వేడుకలు ఒంగోలు బృందావన కళ్యాణమండపంలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మండల మురళీకృష్ణ అభిమానులు శ్రేయోభిలాషులు వ్యాపారవేత్తలు శాలువాలతో, భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు హాజరై మండవ మురళీకృష్ణ చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అక్షర కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కమ్మ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటూ విస్తృతమైన సర్వీస్ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. మంచివాడిగా అందరివాడిగా మండవ మురళీకృష్ణ ఎదిగారని అన్నారు. తన సేవా కార్యక్రమాలతో ఎంతోమందికి ఆప్తుడు అయ్యారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తగా తెలుగుదేశం ఎదుగుదలలో మండవ మురళీకృష్ణ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మండల మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది తన పై ఉంచిన అభిమానానికి హాజరై ప్రతీఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమనిర్వహణలో కీలకపాత్ర పోషించిన పరువురిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు నూక తోటి శరత్ ఆధ్వర్యంలో శరత్ టాక్ షో యూట్యూబ్ ఛానల్ నుదామచర్ల జనార్దన్ ప్రారంభించి అభినందనలు తెలిపారు. మండల మురళీకృష్ణ తనయుడు యువ పారిశ్రామికవేత్త మండల సాయి సుందర్ తో పాటు పలువుర హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గుండ్ల కమ్మ సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ సుబ్బారావు అధ్యక్షుడిగా వ్యవహరించారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ లు యక్కల తులసీరావు, మంత్రి శ్రీనివాసరావు,చుంచు శేషయ్య, డాక్టర్ గుండవరపు రాఘవ, డాక్టర్ మండవ కమలా సుభాష్, అలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు,కామేపల్లి శ్రీనివాసరావు, మారెళ్ల సుబ్బారావు, కొల్లా మధు, శివం ఫౌండేషన్ శ్రీహరి, సూర్యశ్రీ ట్రస్ట్ సర్దార్, షేహనాజ్, పావులూరి పద్మజ,షేక్ సర్దార్ భాష, బొడ్డపాటి వెంకట్, కొఠారి నాగేశ్వర రావు, నల్లూరి మోహనరావు, పోతినేని శ్రీనివాసరావు (%ూ.నా.=%) తెలుగుదేశం, జనసేన పార్టీల ప్రతినిధులు, ఒంగోలు పట్టణంలోని పలు సంగీత సాహిత్య సేవా సంస్థల నిర్వాహకులు ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.

# జిల్లా పోలీస్ స్టేషన్లకు ఆధునిక కంప్యూటర్ పరికరాలు

## అందజేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 16)

పోలీస్ శాఖ ఆధునీకరణను లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐసిజెఎస్ 2.0 ( ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్) ప్రాజెక్టు కింద ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్లకు ఆధునిక డిజిటల్ పరికరాలు అందించటం జరిగింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీస్ స్టేషన్ అధికారులకు ఆల్-ఇన్-వన్ కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు, ప్రింటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో టెక్నాలజీ వినియోగం పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీసీటీఎన్ఎస్ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక కంప్యూటర్లు, కెమెరాలు, ప్రింటర్లు అందించబడ్డాయన్నారు. ఈ కొత్త ఆల్-ఇన్-వన్ కంప్యూటర్లు సీసీటీఎన్ఎస్‌కు అనుకూలంగా రూపొందించబడి, కేసు నమోదు నుండి దర్యాప్తు, విచారణ, న్యాయ ప్రక్రియ మరియు కేసు ఫైనల్ డిస్పోజల్ వరకు సాగే ప్రతి దశను డిజిటల్‌గా ప్రాసెస్ చేసేలా తయారు చేయబడ్డాయి. వీటిలో సీసీటీఎన్ఎస్ కు అవసరమైన అన్ని అప్లికేషన్లు ముందుగానే ఇన్‌స్టాల్ చేయబడి ఉంటాయి.

**జిల్లాకు పంపిణీ చేసిన పరికరాలు :** ఆల్-ఇన్-వన్ కంప్యూటర్లు 176, వెబ్ కెమెరాలు 44, ప్రింటర్లు 48, పాత టెక్నాలజీకి బదులుగా ఈ నూతన కంప్యూటర్లు పోలీస్ శాఖ పనితీరును వేగవంతం చేస్తాయని అధికారులకు తెలిపారు. ఈ సిస్టం ద్వారా కేసుల వివరాలు మరింత పారదర్శకంగా ఉండేలా చేస్తూ, ప్రజలు తమ కేసుల స్థితిగతులను ఆన్‌లైన్‌లో తేలికగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా క్రిమినల్ డేటాను ఎక్సెస్ చేయగల సామర్థ్యం కలిగిన కంప్యూటర్‌తో పనిచేయగలుగుతుందని, ఇది క్రైమ్ అనలిసిస్, డేటా ఇంటిగ్రేషన్, నేరాల నిరోధం వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. వర్చువల్ విచారణలు, వీడియో రికార్డింగ్, సాక్ష్యాల డిజిటల్ స్టోరేజ్ వంటి ఆధునిక విధానాలకు ఈ పరికరాలు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మార్గదర్శనంలో ఈ టెక్నాలజీ నవీకరణలో భాగంగా ఐసిజెఎస్ 2.0 ద్వారా ఈ సిస్టములను పంపిణీ జరిగిందన్నారు. పోలీస్ శాఖలో తక్షణ స్పందన, సమర్థ దర్యాప్తు, ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో అమలవుతోందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీఐలు సుధాకర్, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, యన్. శ్రీకాంత్, హాజరత్తయ్య, డీటీసీ ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐ లు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



